క్లుప్తంగా

రుచి, శుచి తప్పనిసరి



నరసన్నపేట: మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంఈఓలు

నరసన్నపేట: నడగాం ఎంపీయూపీ పాఠశాలను ఎంఈఓలు పేడాడ దాలినాయుడు, ఉప్పాడ శాంతారావు సోమవారం పరిశీలించారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి విద్యా సామర్థ్యాలను తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి, వంట ఏజెన్సీ మహిళలకు సూచనలు చేశారు. భోజనం నాణ్యతగా, శుభ్రంగా ఉండాలన్నారు. పాఠశాల రికార్డులు, విద్యార్థుల వర్క్ బుక్స్‌ను పరిశీలించారు. ఉపాధ్యాయుల పనితీరును అభినందించారు. హెచ్ఎం వి.శ్రీదేవి, ఉపాధ్యాయులు ఉన్నారు

నాణ్యత ప్రదానం

జలుమూరు: జగనన్న గోరుముద్దలో భాగంగా మధ్యాహ్న భోజనం నాణ్యతతోపాటు మెనూ కచ్చితంగా అమలు చేయాలని ఎంఈఓలు బి.మాధవరావు, ఎం.వి.ఆర్.ప్రసాదరావు అన్నారు. పెద్దదూగాం ప్రాథమిక పాఠశాలను వార్షిక తనిఖీల్లో భాగంగా సోమవారం సందర్శించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి వంట ఏజెన్సీ మహిళలకు సూచనలు చేశారు. ఉపాధ్యాయులు పి.శివరామకృష్ణ, డి.సింహాచలం, సీఆర్పీ సీహెచ్ రవికుమార్ పట్నాయక్, సిబ్బంది ఉన్నారు.

యాజమాన్య పద్ధతులే కీలకం



మొక్కజొన్న పంటను పరిశీలిస్తున్న ఏడీ, ఏఓ

నరసన్నపేట: మొక్కజొన్న పంటలో పురుగులు, తెగుళ్లు, పోషక లోపాలపై యాజమాన్య పద్ధతులు పాటించాలని, అప్పుడే మంచి దిగుబడులు సాధ్యమని వ్యవసాయ శాఖ ఏడీ రవీంద్రభారతి అన్నారు. నడగాంలో మొక్కజొన్న పంటను పరిశీలించారు. మొక్కజొన్నకు పురుగులు ఆశించి నష్టం కలిగిస్తున్నాయని రైతులు తెలిపారు. ఏడీ మాట్లాడుతూ రైతులు ఎప్పటికప్పుడు పంటను గమనిస్తూ ఉండాలని, పురుగులను వెంటనే నివారించకపోతే నష్టం పెరుగుతుందన్నారు. రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఏఓ సునీత తదితరులు ఉన్నారు.

అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి



పల్లకీ సేవలో పాల్గొన్న సత్యసాయి భక్తులు

హిరమండలం: సత్యసాయి సేవా సంస్థల అభివృద్ధిలో సభ్యులు భాగస్వామ్యం కావాలని సంస్థ జిల్లా అధ్యక్షుడు ఎన్ని లింగరాజు మాస్టారు అన్నారు. హిరమండలం జోన్ పరిధిలోని సత్యసాయి భజన మండలి, సేవా సమితి కన్వీనర్ల సమావేశాన్ని సోమవారం హిరమండలంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన లింగరాజు మాస్టారు మాట్లాడుతూ నగర సంకీర్తనలతోపాటు సేవా కార్యక్రమాలను విస్తృతం చేయాలని కోరారు. సత్యసాయి బాబా పల్లకీ సేవను భక్తులు నిర్వహించారు. కోఆర్డినేటర్ గుప్తా, సూర రామచంద్రరావు మాస్టారు, నగర సంకీర్తన ఇన్‌చార్జి వినోద్ పాల్గొన్నారు.

గరీబ్ గైడ్‌కే సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ

జలుమూరు: చిన్నదూగాం పంచాయతీ పరిధి తిలారు జంక్షన్‌లో ఉన్న లక్ష్మీనరసింహ స్వామి ఆలయ 62వ వార్షికోత్సవాలు ఈ నెల 20 నుంచి 24 వరకు జరగనున్నాయి. ఈ వార్షికోత్సవ వేడుకల్లో సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ గరీబ్ గైడ్ సంస్థకు అనుమతి ఇవ్వాలని హైకోర్టు ఆదేశించినట్లు సంస్థ అధ్యక్షురాలు భార్గవి సోమవారం తెలిపారు. ఇటీవల రహదారి విస్తరణలో ఆలయం స్వరూపం దెబ్బతికుండా పలు చేట్టామన్నారు. ఆలయ అభివృద్ధికి సంస్థ చేస్తున్న కృషిని కోర్టు గుర్తించిందన్నారు. కార్యక్రమాల నిర్వహణకు సంబంధించిన వివరాలు పోలీస్‌లకు సమర్పించి, వార్షికోత్సవాల సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా శాంతియుత వాతావరణంలో జరిపించాలని కోర్టు పేర్కొందన్నారు.

ఘనంగా సహస్ర కలశస్నపనం

అరసవల్లి: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అరసవల్లి సూర్యనారాయణ స్వామి వారి సన్నిధిలో సహస్ర కలశస్నపనం కార్యక్రమం శాస్త్రోక్తంగా వేదమంత్రోచ్ఛరణల నడుమ ఘనంగా సోమవారం ఉదయం జరిగింది. అనివేటి మండపంలో ప్రధానార్చకులు ఇప్పిలి శంకరశర్మ ఆధ్వర్యంలో అర్చక బృందం వేదమంత్రోచ్ఛారణలతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రారంభ పూజలో ఆలయ ఈవో డి.ఎల్.వి.రమేష్‌బాబు పాల్గొనగా.. పలువురు ఆలయ దాతలు సహస్రకలశాస్నపన కార్యక్రమాన్ని తిలకించారు. ఈసందర్భంగా ప్రధానార్చకులు శంకరశర్మ మాట్లాడుతూ.. మంగళవారం వేకువజామున కుంభసంక్రమణం సందర్భంగా ఆదిత్యుని మూలవిరాట్టుకు పంచామృతాలతో అభిషేక సేవ చేస్తున్న నేపథ్యంలో సహస్ర కలశస్నపన కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు.

ప్రజల వద్దకే పాలన తెచ్చాం

- రూ.6.42 కోట్లతో జల్ జీవన్ పనులు చేపడుతున్నాం
- రూ.2.81 కోట్లతో సచివాలయ, ఆర్‌బీకే భవనాలు నిర్మించాం
- రూ.3.27 కోట్లతో నిర్మించిన రహదారుల ప్రారంభం
- మళ్లీ సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని చేయాలి
- నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్



ఉర్లాంలో ఇంటింటికీ కుళాయిల నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

నరసన్నపేట: మండలంలో ఉన్న 34 పంచాయతీల్లో ప్రతి ఇంటికీ తాగునీరు అందివ్వాలనే లక్ష్యంగా పెట్టుకుని జల్ జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ కుళాయిలు వేస్తున్నామని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో ప్రభుత్వ భవనాలు, కుళాయిలను ప్రారంభించారు. పలు అభివృద్ధి పనులకు సోమవారం శంకుస్థాపన చేశారు.

ప్రారంభాలు, శంకుస్థాపనలు ఇలా..

కిల్లాంలో రూ.25.40 లక్షలతో, కొత్తపేట రూ.40.50 లక్షలతో, నడగాం పంచాయతీ శివరాంపురంలో రూ.24.50 లక్షలతో, మామిడివలసలో రూ.23.50 లక్షలతో, లింగాలపాడులో రూ.15.50 లక్షలతో, జమ్ములో రూ.33.60 లక్షలతో, రావాడపేటలో రూ. 28.80 లక్షలతో, శివరాంపురంలో రూ.25.60 లక్షలతో జల్ జీవన్ మిషన్ ద్వారా నిర్మించిన ఇంటింటికీ కుళాయిల పథకాలను ప్రారంభించారు. మడపాంలో రూ.60.70 లక్షలతో, లుకలాంలో రూ.60.40 లక్షలతో, నడగాంలో రూ.98.10 లక్షలతో, ఉర్లాంలో రూ.78 లక్షలతో, యారబాడులో రూ.56.60 లక్షలతో, కోమర్తిలో రూ.70.50 లక్షలతో జల్ జీవన్ నిధులతో నిర్మించనున్న ఇంటింటికీ కుళాయిల పథకం పనులకు శంకుస్థాపన చేశారు. లుకలాంలో రూ. 21.80 లక్షలతో ఆర్‌బీకే, రూ.20.10 లక్షలతో విలేజ్ హెల్త్ క్లినిక్, కామేశ్వరిపేటలో రూ.20.10 లక్షలతో హెల్త్ క్లినిక్, నడగాంలో రూ.40 లక్షలతో గ్రామ సచివాలయం, రూ.21.80 లక్షలతో ఆర్‌బీకే భవనం, చిక్కాలవలస, ఉర్లాం గ్రామాలో చెరో రూ.20 లక్షలతో గ్రామ సచివాలయ భవనాలు, యారబాడులో రూ.21.80 లక్షలతో ఆర్‌బీకే భవనం, కంబకాయ, తామరాపల్లి గ్రామాల్లో రూ.20.10 లక్షలతో నిర్మించిన విలేజ్ హెల్త్ క్లినిక్‌లను, జమ్ములో రూ.21.80 లక్షలతో ఆర్‌బీకే భవనాలను ప్రారంభించారు. నర్సింగపల్లిలో రూ.1.20 కోట్లతో, నారాయణవలసలో రూ.40 లక్షలు, అంప్లాంలో రూ.50 లక్షలు, కొటారుపల్లిలో రూ.31.50 లక్షలు, గోకయ్యవలసలో రూ. 20 లక్షలతో నిర్మించిన రోడ్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా లుకలాం, నడగాం, కంబకాయ, యారబాడుల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ నరసన్నపేట మేజరు పంచాయతీ నరసన్నపేటతోపాటు మండలంలో 22,389 వేల ఇళ్లకు కుళాయి కనెక్షన్లు ఇవ్వాలని నిర్ణయించామని, ఇప్పటివరకు 14,534 ఇళ్లకు నీటి కనెక్షన్లు ఇచ్చామన్నారు. సచివాలయాలు, ఆర్‌బీకేలు, వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లకు భవనాలు నిర్మించి ప్రభుత్వ పాలనను ప్రజల వద్దకు తీసుకువచ్చామన్నారు. నాడు–నేడు కింద స్కూళ్లు అభివృద్ధి చేశామని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మౌలిక సౌకర్యాలు కల్పించామని, మందుల బడ్జెట్ పెంచామని, వైద్యులను అందుబాటులోనికి తీసుకువచ్చామన్నారు. నరసన్నపేటలో వంద పడకల ఆస్పత్రి ఏర్పాటు చేసి నిపుణులైన వైద్యులను నియమించామన్నారు. అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అమలు చేసి అన్ని కుటుంబాల్లో వెలుగులు నింపామన్నారు. ఈ కార్యక్రమాల్లో డీసీసీబీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, పోలాకి జెడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణచైతన్య, నరసన్నపేట ఎంపీపీ ఆరంగి మురళి, డీసీసీబీ మాజీ చైర్మన్ డోల జగన్, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు చింతు రామారావు, వైఎస్సార్‌సీపీ మండల కమిటీ అధ్యక్షులు లుకలాపు రవి, యువజన విభాగం అధ్యక్షుడు పాగోటి గోవిందరావు, మహిళా విభాగం అధ్యక్షురాలు పుట్టా ఆదిలక్ష్మి, పీఏసీఎస్ అధ్యక్షుడు పి.దాలినాయుడు, మండల పరిషత్ వైస్ ఎంపీపీ చింతల సత్యవతి, సర్పంచ్‌లు నర్సింహమూర్తి, యాబాజి రమేష్, తవిటినాయుడు, పాగోటి కుసుమ కుమారి, అల్లు ఆసిరినాయుడు, ముచ్చ కరుణ, పార్టీ నాయకులు కేసీహెచ్‌బీ గుప్త, బార్ల వేణుగోపాలరావు తదితరులు పాల్గొన్నారు.



నడగాంలో ఆర్‌బీకే భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కృష్ణదాస్, డోల జగన్

నేడు పలు అభివృద్ధి పనులు ప్రారంభం

సారవకోట: మండలంలోని పలు గ్రామాల్లో చేపట్టనున్న అభివృద్ధి పనులను నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ మంగళవారం ప్రారంభించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కమిటీ అధ్యక్షుడు వరుదు వంశీకృష్ణ తెలిపారు. సారవకోటలోని పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులతో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంపై సోమవారం చర్చించారు. అంగూరు, కిడిమి, గొర్రిబంద, చిన్నకిట్టాలపాడు, మాకువ, కూర్మనాథపురం, రామకృష్ణాపురం పంచాయతీల్లో నిర్మించిన రైతు భరోసా కేంద్రాలు, సచివాలయ భవనాలు, విలేజ్ హెల్త్ క్లినిక్‌లు, జల్ జీవన్ మిషన్ కార్యక్రమం ద్వారా వేసిన ఇంటింటికీ కుళాయిలను ప్రారంభిస్తారన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమాలకు పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు హాజరుకావాలని కోరారు. వైస్ ఎంపీపీ గుణుపురం రామారావు, సర్పంచ్‌లు బాడాన కృష్ణారావు, శంకరబాబు, గోవిందరావు, బాబూరావు, మాజీ సర్పంచ్ గొర్లె ఢిల్లీరావు, శలపాక శ్రీనివాసరావు, పార్టీ నాయకులు పారశెల్లి తేజేశ్వరరావు, రావాడ శ్రీనివాసరావు, అరియాపల్లి రాము, తంగి రమణ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ మండల కమిటీ అధ్యక్షుడు వంశీకృష్ణ

న్యాయం చేయాలని వినతి

కొత్తూరు: తనకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్‌కు మండలంలోని మెట్టూరు బిట్–1 ఆర్ఆర్ కాలనీ చెందిన సురవరపు సరస్వతిమ్మ సోమవారం వినతిపత్రం అందజేశారు. వంశధార ప్రాజెక్టు కోసం ప్రభుత్వం తీసుకున్న భూమికి సంబంధించిన రూ.7.67 లక్షల అదనపు పరిహారం తన బ్యాంకు ఖాతాకు జమ చేయకుండా.. గ్రామంలోని బర్రి రమణమ్మ ఖాతాకు అధికారులు ఉద్దేశపూర్వకంగానే జమ చేశారన్నారు. మెట్టూరు బిట్–1 కాలనీకి చెందిన బర్రి శ్రీనివాసరావు ప్రభుత్వ రిజర్వ్ స్థలాలను ఆక్రమించుకుని విక్రయిస్తున్నట్లు సరస్వతిమ్మ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. శ్రీనివాసరావు అక్రమాలపై చర్యలు తీసుకోవాలని కోరారు.

ఒత్తిడిని అధిగమించాలి



విద్యార్థులకు అట్టలు, పెన్నులు అందజేస్తున్న రామరాజు, ఉపాధ్యాయులు

హిరమండలం: పదో తరగతి విద్యార్థులు ఒత్తిడిని అధిగమించి పరీక్షలు రాయాలని రామరాజు చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు పారశెల్లి రామరాజు అన్నారు. అవలంగి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ప్రేరణ అనే కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హెచ్ఎం గొల్లవాడు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన రామరాజు మాట్లాడుతూ చదువులో వెనుకబడిన విద్యార్థులపై ఉపాధ్యాయులు దృష్టి పెట్టాలన్నారు. వారిలో ఉన్న భయాన్ని పోగొట్టి పరీక్షలకు అన్నివిధాలా సంసిద్ధం చేయాలన్నారు. ఈ సందర్భంగా రామరాజు చారిటబుల్ ట్రస్టు తరఫున వివిధ పాఠశాలలకు చెందిన 150 మంది విద్యార్థులకు అట్టలు, పెన్నులను పంపిణీ చేశారు. మండల ప్రత్యేకాహ్వానితుడు తూలుగు తిరుపతిరావు, రిటైర్డ్ హెచ్ఎం ఎద్దు గోపాలదాస్‌నాయుడు, రిటైర్డ్ తెలుగు పండిట్ బందన శ్రీనివాసరావు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజలు



కుంకుమ పూజల్లో పాల్గొన్న మహిళలు

నరసన్నపేట: బసివలస గ్రామంలో ఉన్న బొమ్మాలమ్మ పేరంటాల వార్షికోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. గ్రామ కమిటీ ఆధ్వర్యంలో మహిళలు భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజలు చేపట్టారు. పరిసర గ్రామాలకు చెందిన మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు

జలుమూరు ఏపీఓగా శేఖర్



జలుమూరు: ఉపాధి ఏపీఓగా కె.శేఖర్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేసిన పట్ట సోమేశ్వరరావు ఇచ్ఛాపురం బదిలీపై వెళ్లారు. ఈయన స్థానంలో శేఖర్ విజయనగరం జిల్లా జామి మండలం నుంచి ఇక్కడకు వచ్చారు.

వైభవంగా వీరబ్రహ్మేంద్ర స్వామి కల్యాణం



స్వామివారి కల్యాణాన్ని నిర్వహిస్తున్న భక్తులు

సారవకోట: కిన్నెరవాడలో గల పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో స్వామివారి కల్యాణాన్ని సోమవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయం 56వ వార్షికోత్సవం పురస్కరించుకుని స్వామివారి కల్యాణం నిర్వహించినట్లు అర్చకులు కొరపాక సిద్ధయ్య స్వామి తెలిపారు. ఉదయం ఆలయంలో ప్రత్యేక, విశేష పూజలు చేశారు. సాయంత్రం ఆలయ ప్రాంగణంలో స్వామివారి ఉత్సవ విగ్రహాలు ఏర్పాటు చేసి స్వామి వారి కల్యాణం చేపట్టారు.


22 మద్యం సీసాల స్వాధీనం

పాతపట్నం: స్థానిక ఆల్ ఆంధ్రా రోడ్డు కూడలి వద్ద 22 మద్యం సీసాలను అక్రమంగా తరలిస్తుండగా స్థానిక పోలీసులు సోమవారం స్వాధీనం చేసుకున్నారు. బిల్లులు లేకుండా 22 మద్యం బ్యాటిళ్లను ద్విచక్ర వాహనంపై తీసుకువెళ్తుండగా పట్టుకున్నామని ఏఎస్ఐ టి.శ్రీనివాసరావు తెలిపారు. ద్విచక్రవాహనాన్ని సీజ్ చేశామన్నారు.

సారాతో వ్యక్తి అరెస్ట్

కొత్తూరు: మండలంలోని మాతల బస్ స్టేషన్ వద్ద సోమవారం స్థానిక ఎస్ఐ ఎం.ఎ.అహమ్మద్ తన సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించారు. పార్వతీపురం మన్యం జిల్లా భామిని మండలం చిన్నదిమిలి గ్రామానికి చెందిన బలగ జనార్దరావు ఒడిశాకు చెందిన 5 లీటర్ల నాటుసారా తరలిస్తుండగా పట్టుపడినట్లు తెలిపారు. సారా స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపించినట్లు ఎస్ఐ చెప్పారు.

సమస్యలు పరిష్కరించండి



వినతిపత్రం అందజేస్తున్న రైతులు

మెళియాపుట్టి: ఇనాం భూముల సమస్యలు పరిష్కరించాలని మారడికోట గ్రామానికి చెందిన రైతులు రెవెన్యూ అధికారులను కోరారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో సూపరింటెండెంట్ శంకరరావుకు సోమవారం వినతిపత్రం అందజేశారు. తమ పేర్లపై వేల ఎకరాల భూములు ఉన్నట్లు రికార్డుల్లో చూపిస్తున్నాయన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందడం లేదన్నారు. ఈ సమస్యను పరిష్కరించి న్యాయం చేయాలని కోరారు. ఎంపీడీఓ కొండలరావు, రైతు పెద్దింటి శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

సీఎం జగన్‌తోనే అభివృద్ధి సాధ్యం



తిడ్డిమిలో రూ.2.4కోట్లతో రహదారి పనులకు శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

- పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి
- రూ.4.4 కోట్లతో రహదారులకు శంకుస్థాపన

పాతపట్నం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో అభివృద్ధి సాధ్యమని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మండలంలోని తిడ్డిమి గ్రామంలో రూ.2.4 కోట్ల స్టేట్ డెవలప్‌మెంట్ స్కీమ్ నిధులతో మెళియాపుట్టి–పాతపట్నం (ఆల్ ఆంధ్ర) రోడ్డుకు, గంగువాడలో రూ.2 కోట్ల స్టేట్ డెవలప్‌మెంట్ స్కీమ్ నిధులతో తెంబూరు–పాతపట్నం (టెక్కలి)రోడ్డు నిర్మాణాలకు ఎమ్మెల్యే రెడ్డి శాంతి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ పాలనలో రాష్ట్రం అభివృద్ధిలో పరుగులు పెడుతుందన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదలకు అండగా నిలుస్తున్నారన్నారు. అనంతరం గంగువాడలో నాయకులతో కలిసి సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొర సావిత్రమ్మ, మెళియాపుట్టి జెడ్పీటీసీ సభ్యుడు గూడ ఎండయ్య, పార్టీ మండల అధ్యక్షుడు ఎస్.ప్రదీప్, సచివాలయ మండల కన్వీనర్ వై.సూర్యం, ఏఎంసీ చైర్మన్, వైస్ చైర్మన్‌లు కె.అర్జునుడు, ఎం.తాతయ్య, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు జి.అప్పన్న, మండల కార్యదర్శి జి.రాము, రామకృష్ణ, పార్వతీశం, జయమునిరావు, శశిభూషణరావు, నాయకులు తూలుగు ప్రవీణ్, పడాల రంజీత్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



గంగువాడలో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

విద్యార్థులకు అభినందన



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

బూర్జ: గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్‌లో ఈ నెల 18న జగనున్న జాతీయ స్థాయి (అంతర రాష్ట్ర జూనియర్) అథ్లెటిక్స్ పోటీలకు మండలంలోని కె.కె.రాజపురం జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు హాజరుకానున్నట్లు హెచ్ఎం వై.మాలతి సోమవారం తెలియజేశారు. గతేడాది డిసెంబర్ 8న కోడిరామ్మూర్తి స్టేడియంలో జరిగిన అంతర జిల్లా అథ్లెటిక్స్‌లో 60 మీటర్ల పరుగు పందెం (14 ఏళ్ల విభాగం)లో సలాదుల తులసి ప్రథమ, 60 మీటర్ల పరుగు పందెం (16 ఏళ్ల విభాగం)లో శాసుబిల్లి మాధురి ప్రథమ స్థానాల్లో నిల్చారు. వీరు పదో తరగతి చదువుతున్నారు. వీరు పోటీల్లో పాల్గొనేందుకు పీఎల్‌దేవిపేట యూత్ మెంబర్లు ఆర్థిక సహాయం అందించారు. వీరిని హెచ్ఎం, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు అభినందించారు.

మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట

ఎల్.ఎన్.పేట: మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని ఎంపీపీ రెడ్డి జ్యోతిలక్ష్మి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో ఎంపీపీ అధ్యక్షతనలో మండల సర్వసభ్య సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. పలువురు సర్పంచ్‌లు మాట్లాడుతూ వేసవి వస్తున్న తరుణంలో అన్ని గ్రామ పంచాయతీల్లో తాగునీటికి మొదటి ప్రాధాన్యం కల్పించాలని కోరారు. ఎంపీపీ మాట్లాడుతూ తాగునీటి సమస్య లేకుండా చర్యలు చేపడతామన్నారు. జల్ జీవన్ మిషన్ పథకంలో భాగంగా ప్రతి గ్రామంలోనూ ఇంటింటికి కుళాయిల ఏర్పాటు జరుగుతుందన్నారు. గ్రామాల్లో వీధి దీపాలు వెలగడం లేదని పలువురు ఎంపీటీసీలు సభ దృష్టికి తీసుకువచ్చారు. విద్యుత్ దీపాల కోసం కొత్తగా కొన్ని పంచాయతీల్లో స్తంభాలు ఏర్పాటు చేయనున్నామని ఏఈ వెంకటేశ్వరరావు తెలిపారు. మండల ప్రత్యేకాహ్వానితుడు రెడ్డి రామారావు, జెడ్పీటీసీ సభ్యుడు కె.త్రినాథరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు కె.కృష్ణారావు, వైస్ ఎంపీపీ టి.కుమారి, ఈఓపీఆర్డీ పద్మజ, వివిధ శాఖల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.



విద్యుత్‌శాఖ ఏఈ వెంకటేశ్వరరావు దృష్టికి సమస్యలను తీసుకెళ్తున్న సభ్యుడు

ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల విక్రయం



హిరమండలం: వ్యవసాయ ఉత్పత్తులను విక్రయిస్తున్న దృశ్యం



జలుమూరు: కూరగాయలను విక్రయిస్తున్న సిబ్బంది

హిరమండలం: స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ప్రాంగణంలో ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను సోమవారం విక్రయించారు. కొర్రలతో తయారుచేసిన బిస్కెట్‌లతోపాటు కూరగాయాల అమ్మకాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఏపీఎం శ్రీరామచంద్రమూర్తి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంతో అటు రైతులకు, ఇటు వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేసేవారికి ఎంతో శ్రేయస్కరమన్నారు. ఎంటీ సూర్యనారాయణ, సీసీ అప్పన్న, యూనిట్ ఇన్‌చార్జి రాములమ్మ, లత, ఐసీఆర్పీలు దమయంతి, వెంకటరత్నం హాజరయ్యారు.

వెలుగు కార్యాలయంలో..

జలుమూరు: ప్రకృతి వ్యవసాయ పద్ధతులు ద్వారా పండించిన కూరగాయలు, ఆకుకూరలు తినడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని ప్రకృతి వ్యవసాయ యూనిట్ ఇన్‌చార్జ్ దామోదర మేరీ అన్నారు. వెలుగు కార్యాలయంలో కూరగాయలు, ఆకుకూరలు సోమవారం విక్రయించారు. ఈ కార్యక్రమంలో ఐసీఆర్పీలు అమరావతి, సాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం పంపిణీ

ఆమదాలవలస రూరల్: పట్టణంలో మెట్టెక్కివలస అర్బన్ హెల్త్ సెంటర్ వద్ద సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో గర్భిణులకు సోమవారం పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. హెల్త్ సెంటర్ వద్ద ప్రతి నెలా గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, ఈ పరీక్షలకు హాజరైన గర్భిణులు, వారి కుటుంబ సభ్యులకు, వైద్య సిబ్బందికి ప్రతి నెలా అన్నదానం చేస్తున్నట్లు సత్యసాయి సేవా సమితి సభ్యులు తెలిపారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన వారికి భోజనాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని సత్యసాయి జోనల్ స్టడీ సర్కిల్ ఇన్‌చార్జి ఎస్.వి.రమణ అన్నారు. సమితి సభ్యులు వెంకట కామావధానులు, యోగేశ్వర పట్నాయక్, ఆకెళ్ల రామలక్ష్మి, శేషగిరి, ఈశ్వరమ్మ, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.



భోజనాలు వడ్డిస్తున్న సత్యసాయి సేవా సమితి సభ్యులు

చెడు వ్యసనాలతో జీవితాలు నాశనం

ఎచ్చెర్ల: చెడు వ్యసనాలతో జీవితాలు నాశనమవుతాయని ఎక్సైజ్ సీఐ గోపాలకృష్ణ తెలిపారు. అల్లినగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాదకద్రవ్యాల వాడకం వల్ల కలిగినే నష్టాలపై విద్యార్థులకు సోమవారం అవగాహన కల్పించారు. ఎక్సైజ్ ఎస్సై ఎల్.మాధవి, హెచ్ఎం పార్థసారథి, పాఠశాల సిబ్బంది రేణుకాదేవి, నరసింహామూర్తి, పీడీ జగదీష్ పాల్గొన్నారు.